పత్రికా ప్రకటన

**మోన్రోవియాలోని లైబీరియా ఐ సెంటర్లో కార్నియా మార్పిడి శస్త్రచికిత్సలు చేస్తున్న**
**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ కార్నియా సేవల అధిపతి డా సోమశిలా మూర్తి**
***శస్త్రచికిత్సలకు కార్నియాలను సమకూర్చిన సైట్ లైఫ్ యూఎస్ఏ***

**మార్చి 28, 2018:** ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థలో కార్నియా సేవల అధిపతి డా సోమశిలా మూర్తి లైబీరియా మోన్రోవియాలోని జాన్ ఎఫ్ కెన్నెడీ మెమోరియల్ మెడికల్ సెంటర్ ను సందర్శిస్తున్నారు. ఆమె మార్చి 30వ తేదీవరకూ అక్కడ ఉంటారు. ఈ సమయంలో ఆమె కార్నియా మార్పిడి శస్త్రచికిత్సలు చేస్తారు. వీటికవసరమైన కార్నియాలను ప్రపంచవ్యాప్తంగా కార్నియాల సేకరణ మరియు పంపిణీ సంబంధిత అంతర్జాతీయ సంస్థ, అమెరికా సియాటెల్ కు చెందిన సైట్ లైఫ్ అందజేస్తున్నది.

ఎల్విపిఇఐద్వారా సులభతరం చేయబడి, జులై 2017లో లైబీరియా పూర్వ అధ్యక్షులు డా ఎల్లెన్ జాన్సన్ సిర్లీఫ్ చే ప్రారంభించినప్పటినుంచీ సంస్థనుంచి కార్నియా, గ్లకోమా, రెటీనా మరియు ఆక్యులోప్లాస్టీ నిపుణులు క్లిష్టమైన కేసులను పరిశీలించి, శస్త్రచికిత్సలు చేయడానికి క్రమానుసారంగా లైబీరియా ఐ సెంటర్ కు వెళుతున్నారు. అదనంగా, స్థానిక సిబ్బందికి కేంద్రం రోజువారీ కార్యకలాపాలలో మద్దతునివ్వడానికి ఎల్విపిఇఐనుంచి నేత్ర వైద్యుడు మరియు ఆప్టోమెట్రిస్ట్ల ఒక బృందం శాశ్వతంగా నియమించబడ్డారు. జాన్ ఎఫ్ కెన్నెడీ మెమోరియల్ మెడికల్ సెంటర్ సీఈవో డా జెర్రీ బ్రౌన్ సమర్థవంతమైన నాయకత్వంలో ఈ నేత్ర కేంద్రం అద్భుతంగా పనిచేస్తున్నది. ఇప్పటివరకూ, కేంద్రంలో 7224 ఔట్ పేషంట్లకు చికిత్సచేయగా, అందులో 1000 కి పైగా రోగులు ఉచితంగా చికిత్సను పొందారు. అదేవిధంగా, శుక్లం, కార్నియా మార్పిడి, గ్లకోమా మరియు ఆక్యులోప్లాస్టీ శస్త్రచికిత్సలతో సహా 500కు పైగా జరిగిన శస్త్రచికిత్సలలో 100కు పైగా ఉచితంగా చేసారు.

దేశంలో నేత్ర సంరక్షణా సిబ్బందితో కూడిన ఒక బలవత్తరమైన కార్మికులను తయారుచేయడానికి మరియు నేత్రవైద్యులు, ఆప్టోమెట్రిస్టులు, విజన్ టెక్నీషియన్లు మరియు నర్సింగ్ అసిస్టెంట్లకు ప్రత్యేక శిక్షణనివ్వడానికి కృషి జరుగుతున్నది. లైబీరియా కాలేజ్ ఆఫ్ ఫిజీషియన్స్ అండ్ సర్జన్స్ సమన్వయంతో ఒక ఆప్తల్మాలజీ రెసిడెన్సీ కార్యక్రమం త్వరలో ప్రారంభించబడుతున్నది.

.

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ**

ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) 1986-87 హైదరాబాద్ లో ఒక లాభాపేక్ష లేని, ప్రభుత్వేతర, సామాజిక దృక్పధమున్న సమగ్ర నేత్ర సంరక్షణా సంస్థగా స్థాపించబడింది. ఎల్విపిఇఐ రెండు ట్రస్టుల ద్వారా నిర్వహించబడుతున్నది – ది హైదరాబాద్ ఐ ఇన్స్టిట్యూట్ మరియు ది హైదరాబాద్ ఐ రిసెర్చ్ ఫౌండేషన్. సంస్థ అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రం మరియు విజన్ 2020: ది రైట్ టు సైట్ కార్యక్రమానికి ఒక అంతర్జాతీయ వనరుల కేంద్రం. తన కార్యనిర్వహణకై ఎల్విపిఇఐకి పది క్రియాశీల విభాగాలున్నాయి – వైద్య సేవలు; విద్య; పరిశోధన; దృష్టి పునరావాసం; గ్రామీణ మరియు సామాజిక నేత్ర ఆరోగ్యం; నేత్రనిధి; అనుకూలవాదన మరియు విధాన ప్రణాళిక; సామర్థ్య నిర్మాణం; ఆవిష్కరణ మరియు ఉత్పాదన అభివృద్ధి. మరిన్ని వివరాలకు, www.lvpei.org చూడండి.

ఎల్విపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థ పిరమిడ్ నమూనాలో తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, ఒడిషా మరియు కర్ణాటక రాష్ట్రాలలోని మారుమూల గ్రామీణ ప్రాంతాలను ఆవరిస్తూ ప్రస్తుతం హైదరాబాద్లో ఒక అత్యుత్తమ శ్రేణి కేంద్రం; భువనేశ్వర్, విశాఖపట్నం మరియు విజయవాడలలో 3 తృతీయశ్రేణి కేంద్రాలు; 18 ద్వితీయశ్రేణి కేంద్రాలు; మరియు 169 దృష్టి కేంద్రాలున్నాయి.

**మరింత సమాచారానికి దయచేసి సంప్రదించండి:**

సామ్ బాలసుందరం
అసోసియేట్ డైరెక్టర్ – అడ్మినిస్ట్రేషన్, పబ్లిక్ రిలేషన్స్ & ఫండ్ రైజింగ్
ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ
ఈమెయిల్: sjbala@lvpei.org